వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 206
శుక్రవారం | 16 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5



# పోలీస్ టు పొలిటికల్

వరంగల్ ఎంపీ బరిలో
**పుల్ల శోభన్ కుమార్**

- పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి సై
- కాంగ్రెస్ అధిష్టానం మద్దతు
- అంకుఠిత దీక్షతో ఎస్సై నుంచి ఏఎస్పీ స్థాయికి
- ప్రజలకు సేవ చేసేందుకు సిద్ధం

7 లో..



# రెంటికీ చెడ్డ.. రాజయ్య!

ఆయన రాజకీయ భవితవ్యం ప్రశ్నార్థకం

- బీఆర్ఎస్‌కు రాజీనామా
- కాంగ్రెస్‌లో చేరాలన్న ఆకాంక్షపై ప్రతికూలత
- వద్దే వద్దంటున్న హస్తం నేతలు
- వెంటాడుతున్న గత పాపాలు
- ఊగిసలాటలో తాటికొండ అనుచరులు

తాటికొండ రాజయ్య.. పరిచయం అక్కరలేని పొలిటీషియన్.. ఆయన రాజకీయంగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలకంటే ఇతరత్ర విషయాల్లోనే ఎక్కువ పాపులారిటీ సంపాదించారు. ఆయన మీద వచ్చినన్ని రూమర్స్ మరే పొలిటికల్ నాయకుడిపై రాలేదనే చెప్పవచ్చు. అదే ఆయన పొలిటికల్ ఇమేజ్‌ను దెబ్బతీస్తుందా అంటే చాలా మంది రాజకీయ పరిశీలకులు అవుననే సమాధానం చెబుతున్నారు. తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రిగా, స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యేగా సుపరిచితులైన తాటికొండ రాజయ్య రాజకీయ భవితవ్యం నేడు ప్రశ్నార్థకంగా మారింది. తన సొంత పార్టీ కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధపడిన ఆయన మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఆశ్రయం ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఇదే సమయంలో రాజయ్య వద్దే వద్దు అంటూ స్థానిక కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. కామాంధుడైన రాజయ్యను ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దంటూ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. దీంతో తాటికొండ రాజయ్య పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిగా మారిందన్న ప్రచారం సాగుతోంది.

– వరంగల్ వాయిస్, జనగామ

వివరాలు 2లో..



## రాజన్నను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కోడెను కట్టేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర, వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలంతా బాగుండాలని, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నట్టు నన్నపునేని నరేందర్ తెలిపారు.

– వరంగల్ వాయిస్, వరంగల్



8లో

## కుల గణనకు అసెంబ్లీ ఆమోదం

- సమున్నత సమాజ నిర్మాణానికి శ్రీకారం
- ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన బీసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం



2లో

## కదం తొక్కిన కార్మికలోకం

- వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి పోచమ్మ మైదాన్ వరకు మహా ప్రదర్శన
- వేలాదిగా తరలి వచ్చిన కార్మికులు

# రెంటికీ చెడ్డ.. రాజయ్య!



**ఆయన రాజకీయ భవితవ్యం ప్రశ్నార్థకం**

**బీఆర్ఎస్‌కు రాజీనామా**

**కాంగ్రెస్‌లో చేరాలన్న ఆకాంక్షపై ప్రతికూలత**

**వద్దే వద్దంటున్న హస్తం నేతలు**

**వెంటాడుతున్న గత పాపాలు**

**ఊగిసలాటలో తాటికొండ అనుచరులు**

**వరంగల్ వాయిస్, జనగామ :** తెలంగాణ తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ మాజీ ఎమ్మెల్యే తాటకొండ రాజయ్య రాజకీయ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. కాంగ్రెస్‌లో చేరి రాజకీయంగా లబ్ధిపొందాలనుకున్న ఆయనకు సొంత నియోజకవర్గంలో గతంలో మహిళలను వేధించిన వ్యవహారం వెన్నాడుతోంది. ఆయనను కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దంటూ మహిళలు డిమాండ్ చేస్తున్నారు. దీంతో రాజకీయంగా ఇక ఆయన చాప్టర్ క్లోజ్ అయినట్లేనన్న ప్రచారం సాగుతోంది. అటు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లలేక, బీఆర్ఎస్‌లో కొనసాగలేక ఇక నామమాత్రంగా ఉండే పరిస్థితులు దాపురించాయి. ఈ నెల 3వ తేదీన బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన రాజయ్య.. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమయ్యారు. అయితే కాంగ్రెస్‌లో రాజయ్య చేరికకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి.



## కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ప్రస్థానం..

2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుంచి తాటికొండ రాజయ్య ఎమ్మెల్యేగా గెలిచారు. తెలంగాణ ఉద్యమం ఎగిసి పడుతున్న తరుణంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరిగే పరిస్థితి లేకపోవడంతో రాజయ్య ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉద్యమ పార్టీ టీఆర్ఎస్ లో చేరారు. అనంతరం జరిగిన ఉప ఎన్నికలతో పాటు 2014, 2018 ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నుంచి గెలిచారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన మంత్రివర్గ విస్తరణలో రాజయ్య తొలి ఉపముఖ్యమంత్రి పదవి వరించింది. అయితే కొద్ది రోజులకే వివిధ ఆరోపణలు తలెత్తడంతో పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు రాజయ్య పదవికి రాజీనామా చేశారు. అప్పటినుంచి రాజయ్య ఎమ్మెల్యేకే పరిమితమయ్యారు. రాజయ్యపై సొంత పార్టీకి చెందిన మహిళ లైంగిక ఆరోపణలు చేయడం అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది.

## రాష్ట్ర రైతుబంధు చైర్మన్‌గా..

స్టేషన్ ఘన్ పూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా రెండు పర్యాయాలు బీఆర్ ఎస్ ఎమ్మెల్యేగా రాజయ్య విజయం సాధించారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం మహిళలను వేధించినట్లు పలు అభియోగాలు ఎదుర్కొన్నారు. దీంతో గత ఏడాది డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాజయ్యకు గులాబీ పార్టీ టికెట్ లభించలేదు. అయితే అప్పుడే రాజయ్య పార్టీ మారుతున్నట్లు ప్రచారం సాగింది. దీంతో స్పందించిన అధిష్ఠానం రాజయ్యకు రాష్ట్ర రైతుబంధు చైర్మన్ పదవి ఇచ్చారు. మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి కావడంతో రాష్ట్రంలో గులాబీ పార్టీ అధికారం కోల్పోవాల్సి వచ్చింది. దీంతో రాష్ట్ర రైతుబంధు చైర్మన్ పదవిని రాజయ్య కోల్పోయారు.

## ఎంపీ టికెట్ పై గురి..

అసెంబ్లీ టికెట్ రాకపోవడంతో తాటికొండ రాజయ్య వరంగల్ ఎంపీ టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. అయితే ఎంపీ స్థానానికి హేమా హేమీలు సిద్ధపడడంతో ఎంపీ టిక్కెట్ కూడా తనకు రాదని తెలుసుకున్న రాజయ్య బీఆర్ఎస్ పార్టీతోపాటు ఆ పార్టీ అధినేత కేసీఆర్, కేటీఆర్ లపై పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు తన రాజీనామాను కేసీఆర్ కు పంపించారు. రాజీనామా చేసిన రోజునే పార్టీ కార్యకర్తలతో చర్చించి ఏ పార్టీలో చేరుతాననే విషయాన్ని చెబుతానంటూ రాజయ్య విరీడియా సాక్షిగా ప్రకటించారు. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహలతో రాజయ్య మంతనాలు చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి ఒకే చెప్పారు. అయితే నియోజకవర్గ కాంగ్రెస్ నేతల నుంచి వ్యతిరేకత ఎదురవడంతో పాటు వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు సైతం రాజయ్యను పార్టీలోకి చేర్చుకోవడాన్ని వ్యతిరేకించారు.

## సీన్ రివర్స్..

ఇంతలో సీన్ రివర్స్ అయ్యింది. రాజయ్యను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దంటూ స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులు, ఇతర మహిళా నాయకులు అధిష్టానానికి విన్నవించుకున్నారు. అంతటితో ఆగకుండా పలువురు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్ లోని కాంగ్రెస్ భవన్ ఎదుట ఆందోళన చేశారు. కామాంధుడ్కైన రాజయ్యను ఎట్టి పరిస్థితుల్లో పార్టీలోకి తీసుకురావద్దంటూ సూచించారు. అయినా రాజయ్య తన ప్రయత్నాలను ఢిల్లీ కేంద్రంగా కొనసాగించారు. ఢిల్లీ పెద్దలు సైతం మొహం చాటేసినట్లు సమాచారం. దీంతో రాజయ్య రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

# కదం తొక్కిన కార్మిక లోకం

**వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి పోచమ్మ మైదాన్ వరకు మహా ప్రదర్శన**

**వేలాదిగా తరలి వచ్చిన కార్మికులు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** కార్మిక లోకం కదం తొక్కింది. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా అన్ని కార్మిక సంఘాలకు చెందిన ప్రతినిధులు, కార్మికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ర్యాలీలు, ధర్నాలతో హోరెత్తించారు. వరంగల్ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్స్ జాయింట్ ఫ్లాట్ ఫారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి పోచమ్మ మైదాన్ వరకు మహా ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్, ఐఎన్ టీసీ జిల్లా అధ్యక్షుడు పుల్లా రమేష్, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నర్రా ప్రతాప్, సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి, రైస్ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.బాలరాజు ముఖ్యఅతిథిలుగా పాల్గొని మాట్లాడారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేటు అనుకూల బీజేపీ ప్రభుత్వం బరితెగించి ప్రజా కార్మిక వ్యతిరేక పరిపాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. దేశంలోని సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ఒకపక్క నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా నరేంద్ర మోడీ ఏమాత్రం పట్టించు కోలేదన్నారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, కూరగాయల ధరలు పెరుగుతున్నా వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా యావత్ కార్మిక వర్గం రెండు రోజులపాటు నిరసనలు తెలుపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మాలోతు సాగర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు, ఐఎన్ టీసీ నాయకులు పాశం రవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలు, రైతు సంఘాల నాయకులు గజ్జల లింగమూర్తి, సుంచు జగదీశ్వర్, ఎండి కాసిం, ఎండి మహబూబ్ పాషా, సింగారపు బాబు, ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల, జన్ను ప్రకాష్, ఇనుముల శ్రీనివాస్, సాంబమూర్తి, యాకోబు, పనస ప్రసాద్, దండు లక్ష్మణ్, విక్టోరియా, సుమలత తదితరులు పాల్గొన్నారు.



## అశోక్, గోపన్నలను వెంటనే కోర్టులో హాజరు పరచాలి..

న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్, వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి గోపన్నను వెంటనే కోర్టులో హాజరు పరచాలని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్ చేసింది. వీరిని మహబూబాబాద్ జిల్లా బయ్యారం పోలీసులు గత రాత్రి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం వరంగల్ నగరంలోని కాశిబుగ్గ జంక్షన్ లో ధర్నా నిర్వహించారు. కామ్రేడ్ అశోక్, గోపన్నలు ఈ దేశ విముక్తి కోసం, భూస్వామ్య పెట్టుబడి దారి సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా బాల్యం నుంచే విప్లవోద్యమంలో పనిచేస్తున్నారని పలువురు గుర్తు చేశారు. వీరితోపాటు అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య, మహబూబాద్ జిల్లా న్యూ డెమోక్రసీ నాయకులు కామ్రేడ్ పుల్లన్నను అరెస్టు చేశారని వీరిని కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆరెల్లి కృష్ణ, అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు, ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, ఐఎఫ్ టీయూ నగర అధ్యక్ష కార్యదర్శులు బన్న నర్సింగం, జన్నారం రాజేందర్, గద్దల ప్రభాకర్, రాజు, నారాయణ, ఏలియా పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన సేవలు అందించాలి

**డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ బి.రవీంద్ర నాయక్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వైద్య వృత్తిలో ఉన్న అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ డాక్టర్ బి రవీంద్ర నాయక్ సూచించారు. వరంగల్, హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందితో శుక్రవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర నాయక్ మాట్లాడుతూ కుటుంబ సంక్షేమ, మాతా శిశు సంరక్షణ, సంక్రమిత వ్యాధులు అసంక్రమిత, టీబీ, ఎయిడ్స్ వివిధ రకాల వ్యాధుల కార్యక్రమాలపై విపులంగా సమీక్షించి తగు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ మీరు చెప్పిన సలహాలు, సూచనలను తగు విధంగా పాటించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి ఆరోగ్య సూచికల పైన పూర్తి గణాంకాలతో జిల్లాను ముందువరుసలో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎండిహెచ్వోలు డాక్టర్ సుదర్ సింగ్ డాక్టర్ మదన్మోహన్ డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ గోపాలరావు, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ యాకూబ్ పాషా, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పద్మశ్రీ, డాక్టర్ హిమబిందు, డాక్టర్ వాన శ్రీ డి టి సి ఓ, డాక్టర్ వాన శ్రీ డి ఐ ఓ, డాక్టర్ ఉమాశ్రీ ఎన్సిడి, డాక్టర్ నరసింహారెడ్డి ఫిజియోథెరపీ మరియు సంబంధిత శాఖల సిబ్బందుల నివేదికలు వివరించడం జరిగినది.

# 19,20 డివిజన్లలో రేపు నీటి సరఫరా బంద్

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కాశిబుగ్గ పరిధిలోని ఎరుకల వాడ వాటర్ ట్యాంక్ లో గేట్ వాల్వ్ అవుట్ లెట్ మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున 19 వ డివిజన్ పరిధిలోని వివేకానంద కాలనీ-1,2 ప్రాంతాలతోపాటు, 20వ డివిజన్ పరిధిలోని శాంతినగర్, పద్మా నగర్, చెరువు కట్ట ప్రాంతాల్లో శనివారం నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు బల్దియా డీఈ సారంగం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

## కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలి

### కలెక్టరేట్ ఎదుట కార్మిక సంఘాల మహాధర్నా



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహించడం జరిగింది. శుక్రవారం ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం నుంచి కలెక్టరేట్ వరకు మహా ప్రదర్శన చేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున కార్మికులు రైతులు నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణం రెండు గంటల పాటు దద్దరిల్లిపోయింది. పోలీసులు లోనికి వెళ్లకుండా భారీ బందోబస్తును నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్, సీపీఎం జిల్లా కన్వీనర్ బోట్ల చక్రపాణి, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భికపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సారంపల్లి వాసుదేవరెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య, ఎంసీపీఐ జిల్లా నాయకులు హంసారెడ్డి, ఏఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు కూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజు గౌడ్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగ, కార్మిక, వ్యవసాయ కూలీల, సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీని బీజేపీ విస్మరించిందన్నారు. నేడు ఉద్యోగ కల్పన పూర్తిగా పడిపోయి గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి నిరుద్యోగం చేరిందని వారు విమర్శించారు. శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయాయని, ధరలను నియంత్రిస్తామని చేసిన వాగ్దానం అమలు కాకపోగా ధరలు కనివిని ఎరగని రీతిలో 30 నుంచి 56శాతం మేరకు పెరిగాయని, పెట్రో ఉత్పత్తులపై పన్నుల వాటాను 243 శాతానికి పెంచారని మండిపడ్డారు. కేంద్ర బీజేపీ కార్పొరేట్ అనుకూల మతతత్వ విద్వేష రాజకీయాలతో ప్రజల మధ్య చీలిక తెచ్చి మరోసారి కేంద్రంలో అధికారంలోకి రావాలని చూస్తుందని, దీనికి వ్యతిరేకంగా కార్మికులు రైతులు పెద్ద ఎత్తున ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ ధర్నాకు బండి పర్వతాలు, కర్రె లక్ష్మణ్, గడ్డం నాగార్జున, బొల్లారం సంపత్ అధ్యక్షత వహించగా కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, గొడుగు వెంకట్,మంద సంపత్, ఎంఎస్ రావు, నాయిని లక్ష్మారెడ్డి, బంక సరళ, మైముదా, జమున, కల్పన, రమాదేవి, సమ్మక్క, కుమారస్వామిలతో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

## మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండలంలోని స్థానిక విశ్రాంతి భవనం నుంచి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్ లో కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ ఏఐటీయూసీ, రైతు సంఘం, తెలుగు రైతు, కిసాన్ కాంగ్రెస్, ఐఎఫ్ టీయూ, బీఆర్ టీయూ, ఐఎఫ్ టీయూ సంఘాలతో పాటు అంగన్వాడీ ఆశా వర్కర్స్, మధ్యాహ్న భోజనం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, పశుమిత్ర, ఐకేపీ, వీవోఏలు, భవనిర్మాణ కార్మిక సంఘం, పాఠశాల స్కావేంజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల గుట్టయ్య, వరిపల్లి వెంకన్న, బాబు గౌడు, బైస స్వామి, వెంకన్న, తూటి వెంకటరెడ్డి, చిర్ర వెంకన్న, ఇరుగు అనిల్, ఇరుగు నాగయ్య, పెరుమల్ల పుల్లయ్య, యస్ కె దస్తగిరి, సీహెచ్ లక్ష్మి, నరసమ్మ, బి పద్మ, వీరలక్ష్మి, సరస్వతి, అనిత, స్వరూప, ఆదిలక్ష్మి, కౌసల్య, బొల్లం ఎల్లయ్య, పాషా, గుగులోతు అనుమంతు, వెంకన్న, టి లల్లి, రేణుక, కృష్ణ, నరసయ్య, వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

### విద్యార్థి సంఘాల భారీ ర్యాలీ




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దేశంలో బీజేపీ ప్రభుత్వం భావి భారత పౌరుల మధ్య కుల, మత విభేదాలు సృష్టించి, విద్యారంగాన్ని పూర్తిగా కాషాయీకరించే కుట్రలో భాగంగా తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం-2020ని తక్షణమే రద్దు చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న “గ్రామీణ భారత్ బంద్ కు మద్దతుగా” హనుమకొండలోని సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి హనుమకొండ కాజీపేట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహారావు, ఎఐడీఎస్ఓ జిల్లా ఇంచార్జి సత్యనారాయణ, పీడీఎస్ యూ నగర అధ్యక్షుడు రంజిత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల చరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, ఎఐఎస్ బీ జిల్లా నాయకులు బానోత్ నవీన్ నాయక్, ఏఐఎఫ్ డీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్ సావిత్రిలు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాలకు కట్టబెడుతున్నదన్నారు. విద్య రంగానికి కేంద్ర బడ్జెట్ లో 10శాతం నిధులు కూడా కేటాయించకుండా విద్యారంగ అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్నదని దుయ్యబట్టారు. జాతీయ స్థాయిలో పరిశోధక విద్యార్థులకు ఇవ్వవలసిన ఆర్ జేఎన్ఎఫ్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ లాంటి జాతీయ స్థాయి ఫెలోషిప్ లను కుట్రపూరితంగా కుదించి, నిలిపివేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీ విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నారని ఆక్షేపించారు. పాఠ్యపుస్తకాలలో డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని, శాస్త్రీయ, లౌకిక, ప్రజాస్వామ్య, సోషలిస్టు భావాలను తొలగించి, అశాస్త్రీయ, మూఢనమ్మకాలను పాఠ్య పుస్తకాలలో చేరుస్తూ విద్యారంగాన్ని, భారత సమాజాన్ని అంధకారంలోకి తీసుకెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, జస్వంత్ , అరుణ్, రాకేష్ రెడ్డి, ఉదయ్ భాస్కర్, పీడీఎస్ యూ జిల్లా నాయకులు మహేష్, వంశీ, ముషారఫ్, బన్నీ, ఏఐఎస్ బీ జిల్లా నాయకులు సాయి తేజ, వినయ్, పీడీఎస్ యూ జిల్లా నాయకులు వినయ్, అశోక్ , నితీష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రాజేష్, వెంకన్న, ఎఐడీఎస్ఓ జిల్లా నాయకులు అభి, గోవింద్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

### సీఐటీయూ జిల్లా నాయకుడు తొగటి బ్రహ్మచారి



**వరంగల్ వాయిస్, గీసుగొండ :** గ్రామీణ బంద్ నేపథ్యంలో గీసుకొండ మండలంలో ఆల్ ట్రేడ్ యూనియన్ సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కేఎం నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని వ్యాపార సంస్థలు, బ్యాంకులు, పరిశ్రమలను కేంద్ర బీజేపీ రైతు కార్మిక మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా బంద్ నిర్వహించారు. అనంతరం గీసుకొండ మండల కేంద్రంలో కార్మిక రైతు ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా తొగటి బ్రహ్మచారి, గోనే కుమార్ స్వామి మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కోసం పార్లమెంట్ లో చట్టం చేయాలని, కార్మికులకు నష్టం చేసే నాలుగు రెబల్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ఆపాలని, ఢిల్లీలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న రైతులపై పోలీసులు చేస్తున్న దాడులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ మతతత్వ పార్టీని ఓడించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సారంపల్లి రత్నాకర్ రెడ్డి , కందికొండ కుమార్ స్వామి, సంధ్య, బండి బుచ్చయ్య, చిన్నగారి రాణి, వజ్ర, రమేష్, జక్కుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కేయూ పరిపాలన భవనం ముందు సమ్మె




**వరంగల్ వాయిస్, కేయూ :** నేడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో కేయూ పరిపాలన భవనం ముందు సమ్మె చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కచ్చకాయల చిరంజీవి హాజరై మాట్లాడుతూ లంసం, క్యాజువల్ ఉద్యోగులందరినీ అవుట్ సోర్సింగ్ విధానంలో కాకుండా కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చి ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ కార్మికులపై అమలు చేస్తున్న 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ సీఐటీయూ నాయకులు వీసీని కలిసి ఉద్యోగుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరారు. వీసీ రమేష్ సానుకూలంగా స్పందించి 4రోజులలో ఉద్యోగులందరితో భేటీ అయి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇందులో సీఐటీయూ అధ్యక్షుడు ఆకుతోట రామచందర్, కార్యదర్శి దేశిని రవికుమార్, ఉపాధ్యక్షులు పల్లం రాజు, మధు, ట్రెజరర్ ఎం రాజేందర్, సందీప్, కృష్ణ, శోభ, లక్ష్మీ, రాణి, సరోజన పాల్గొన్నారు.

# మతతత్వ విధానాలను వ్యతిరేకిద్దాం




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ, కార్పొరేట్ మద్దతు విధానాలను వ్యతిరేకించాలని వామపక్ష కార్మిక రైతు సంఘాల నాయకులు అన్నారు. కేంద్ర కార్మిక కర్షక సంఘాలు ఇచ్చిన దేశవాపిత కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో వామపక్ష రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుంచి ఆంధ్ర బ్యాంకు మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ లో రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు ముంజంపల్లి వీరన్న, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఆలకుంట్ల సాయలు, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చిన్నాల స్వామిలు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్పోరేటర్ రంగానికి ఊడిగం చేస్తూ మతతత్వ విధానాలను అనుసరిస్తూ, కార్మిక కర్షకులు లక్షలాది కుటుంబాలను బజారు పాలు చేస్తున్న, కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలన్నారు. బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగ ,కార్మిక వర్గ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని వారు ఎద్దేవా చేశారు. అలాగే కార్పోరేట్ రంగాలకు ఊడిగం చేస్తూ సహజ వనరులను మొత్తం కార్పొరేట్లకు దోచి పెట్టేలా ప్రభుత్వం ఉపయోగపడుతుందని వారు అన్నారు. కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీసీ జిల్లా అధ్యక్షుడు హెూమ భిక్షపతి, సీఐటీయూ మండల కన్వీనర్ జమ్మల శ్రీను, పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షుడు తొట్టి హరీష్, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సోమిరెడ్డి, సాయిమల్లు, గణపురం లక్ష్మణ్ మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్, మంగళపల్లి ప్రసాద్, వెంకన్న, రాంనర్సయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు హనుమాన్ల రేణుక, శోభ అరుణ శ్రీదేవి, అంగన్వాడి టీచర్స్, వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు గండి శైలజ సాంబలక్ష్మి, వెంకటలక్ష్,మి మనోధర, ప్రైవేట్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షరీఫ్, మంగళ పెల్లి మల్లయ్య, ఎల్లయ్య, వీరన్న వెంకన్న ప్రభాకర్, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గద్దల అంజయ్య, రామచందర్, మంగళపల్లి శ్యాంసుందర్, మంగళపల్లి మధు, గజ్జి యాకయ్య, అన్ని రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు సమయం కేటాయించాలి

## అర్జున అవార్డు గ్రహీత జోసెఫ్ జి అబ్రహం




**వరంగల్ వాయిస్, నిట్ వరంగల్ :** నిట్ వరంగల్ లో మూడు రోజుల ఇంటర్ నిట్ అథెలెక్టిక్స్, ఖో-ఖో టోర్నమెంట్‌లను నిర్వహిస్తోంది. శుక్రవారం ఇన్‌స్టిట్యూట్ స్టేడియంలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి అంతర్జాతీయ అథ్లెట్ అర్జున అవార్డు గ్రహీత జోసెఫ్ జి అబ్రహం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రొఫెసర్ బిద్యధర్ సుబుధి, డైరెక్టర్ నిట్ వరంగల్, ప్రొ. డి.శ్రీనివాసాచార్య, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్, స్పోర్ట్స్ ఆఫీసర్, నిట్ కాలికట్ పరిశీలకుడు శ్రీ ధనేష్, అతిథులుగా పాల్గొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా జోసెఫ్ జిఅబ్రహం తన ప్రసంగంలో మాట్లాడుతూ ఇంటర్ నిట్ టోర్నమెంట్‌లను నిర్వహించడం సంతోషంగా ఉందని, ప్రతి విద్యార్థి శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలకు కొంత సమయం కేటాయించాలన్నారు. భారతదేశాన్ని ఆరోగ్యవంతమైన దేశంగా మార్చేందుకు భారత ప్రభుత్వం ఫిట్ ఇండియా ఉద్యమాన్ని నిర్వహిస్తోందన్నారు . పాల్గొన్న వారందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ ఈ టోర్నీలో 20 ఎన్ఐటీల నుంచి 800మంది విద్యార్థులు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. “శారీరక దృఢత్వం చాలా ముఖ్యమైనది ప్రతి విద్యార్థి తన దినచర్యలో ఫిట్‌నెస్ కోసం కొంత సమయాన్ని కేటాయించాలని అని తెలిపారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.దయానిధి మాట్లాడుతూ ఎన్ఐటీ వరంగల్‌లోని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రతిరోజూ అదనపు అకడమిక్ యాక్టివిటీస్ నిర్వహిస్తోందని, ఇన్‌స్టిట్యూట్‌లో తరచూ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన మొలుగూరి భిక్షపతి




**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల అభివృదే తన లక్ష్యంగా పరకాల నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడైన పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి శుక్రవారం హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు పరకాల మాజీ ఎంపీపీ పావుశెట్టి సుకన్య, బీజేపీ నాయకులు దుబాసి వెంకటస్వామి, బలబద్ర రాజు, దేవు శ్రీను కాంగ్రెస్ పార్టీలో చేరారు. రెండు సార్లు పరకాల సర్పంచ్ గా, ఒకసారి జడ్పీటీసీగా, ఉమ్మడి వరంగల్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్, ఎమ్మెల్యేగా పనిచేసిన మొలుగూరి భిక్షపతి కాంగ్రెస్ చేరడం జరగింది. తెలంగాణ ఉద్యమకారుడు , పలువురిని ఎమ్మెల్యేగా గెలిపించిన ఘనత, పరకాలలో రాజకీయ చక్రం తిప్పగల వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్తేజంతో పాటు కాంగ్రెస్ బలోపేతం అవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

## మంత్రుల పర్యటన ఏర్పాట్ల పరిశీలన



**వరంగల్ వాయిస్, ములుగు :** మేడారంలో రెవెన్యూ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దేవాదాయ ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క శనివారం పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అమ్మవార్ల గద్దేల ప్రాంగణం, మీడియా పాయింట్, హరిత హెూటల్, ఆర్టీసీ బస్టాండ్, పరిసర ప్రాంతాల్లో జరుగుతున్నా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణు గోపాల్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, డీపీఓ వెంకయ్య, ఎమ్మార్వో రవీందర్ పాల్గొన్నారు.

## డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీంద్ర నాయక్‌కు సన్మానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** డా.బి.రవీంద్ర నాయక్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌గా పదవీ బాధ్యతలు తీసుకుని ప్ ప్రథమంగా స్వ స్థలం వరంగల్ నగరానికి విచ్చేసిన సందర్బంగా తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ (టీజీపీఏ) స్టేట్ కమిటీ పక్షాన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ)హాల్ వరంగల్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల డీఎంహెచ్ఓలు, డా కె.వెంకట రమణ, డా.బి.సాంబ శివ రావు, ప్రోగ్రాం అధికారులు, స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్, హనుమకొండ జిల్లా ఫార్మసీ సూపర్ వైజర్ వి. పద్మజా దేవి, వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యం.అవినాష్, ఆర్.ప్రకాష్, జి.వీరేందర్, ఉమేందర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫార్మసిస్ట్స్ సమస్యలు అన్నింటిని పరిష్కారం చేయాలని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.

## అవినీతీపై విచారణ చేయాలి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం అధికార అండదండలతో చేసిన స్కామ్ లకు పలువురు బలయ్యారని అన్నారు. పర్వతగిరి సొసైటీలో జరిగిన అవినీతిపై విచారణకు జిల్లాస్థాయి అధికారులు తక్షణమే ఆదేశించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు అధికారులకు బెదిరించి అనేక రకాలుగా అవినీతి పాల్పడ్డారని, సొసైటీ చైర్మన్ పై చర్యలు తీసుకొని జరిగిన అవినీతి సొమ్ము రికవరీ చేసే విధంగా మా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. అనేక రకాలుగా ఎరువులు బస్తాలపై అవినీతి, వడ్లు కొనుగోలుపై అవినీతి, మొక్కజొన్నపై జరిగిన అవినీతి లాంటి వాటికి కారకులైన చైర్మన్, కిందిస్థాయి సిబ్బంది చర్యలు తీసుకొని అవినీతి పాల్పడ్డ వారందరి దగ్గర ఉంచి రికవరీ అయ్యే విధంగా మా ప్రభుత్వం ముందడుగు వేసి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి గ్రామ పార్టీఅధ్యక్షుడు కుసం రామచందర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, మాసన, సువార్త, సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్ బుట్ల వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాస్, దరావత్ వెంకన్న, మోహన్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, మండల్ యువజన నాయకులు, సంతోష్ కుమార్, అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మేడారం జాతర కంట్రోల్ రూమ్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, మలుగు :** మేడారం ఐటీడీఏ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మేడారం జాతర కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మేడారం జాతరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ (1800-425-0620) ను సంప్రదించవచ్చని, ఈ టోల్ ఫ్రీ నంబర్ 19 నుంచి భక్తులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. జాతర లో మొత్తం 382 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నామని, మూడు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ అందుబాటులో ఉంటాయని, జాతరలో ఎనిమిది జోన్లుగా 42సెక్టార్స్ గా విభజించి ప్రతి జోన్ లో నోడల్ అధికారి, జోనల్ అధికారి, సెక్టోరల్ అధికారి విధులలో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి శ్రీజ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణు గోపాల్, జిల్లా ఈ-డిస్ట్రిక్ మేనేజర్ దేవేందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌గా ఎంపికైన వారికి అభినందనలు

### నాలుగో బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి



**వరంగల్ వాయిస్, మామునూర్ :** నాలుగో బెటాలియన్ ట్రైనింగ్ సెంటర్లో దాదాపుగా 300మంది కానిస్టేబుల్ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వగా అందులో 30మంది అభ్యర్థులు కానిస్టేబుల్ గా ఎంపిక అవ్వడం పట్ల కమాండెంట్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ గా ఎంపికైన వారిని కమాండెంట్ డి శివప్రసాద్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదలతో కష్టపడితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని వీరు జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ట్రైనింగ్ ఇచ్చిన ట్రైనింగ్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలంలో మొక్కు తీర్చుకున్న రామకృష్ణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భద్రాచలంలోని శ్రీరాముడి ఆలయాన్ని శుక్రవారం దర్శించుకొని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తన మొక్కు తీర్చుకున్నారు.
డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలని భద్రాచలంకు వచ్చి శ్రీరాముడికి మొక్కులు చెల్లిస్తానని దేవుడిని వేడుకున్నానని, దేవుడు కరుణించి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేశారని, దానికి గాను తాను కృతజ్ఞతతో భద్రాచలంలోని శ్రీరాముడు ఆలయాన్ని దర్శించి మొక్కులు చెల్లించాలని ఈ సందర్భంగా రామకృష్ణ అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ ఎంపీ ఆస్పిరెంట్లకి కూడా ప్రజల, దేవుడి ఆశీస్సులు ఉండాలని రాముడి గుడిలో పూజలు చేసినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మద్దతుతో భారీ మెజారిటీతో ఎంపీ సీట్లుగా గెలుస్తామని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో అండమాన్ నేవీ ఆఫీసర్ నంద కిషోర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బంద్ విజయవంతం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జాతీయ కార్మికుల సంఘాల పిలుపు మేరకు దేశ వ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ రవాణా భారత్ బంద్ విజయవంతమైంది. పెద్ద ఎత్తున ఆటో, స్కూల్ బస్, క్యాబ్ , డ్రైవర్లు పెద్ద ఎత్తున గ్రామీణ రవాణా రంగం బంద్ లో పాల్గొన్నారు. హనుమకొండ ట్రై సిటీలో ఆటో క్యాబ్, లారీ ,డీసీఎం, స్కూల్ బస్సు, ట్రాన్స్ పోర్ట్, టాటా ఏసీ డ్రైవర్స్ అంబేద్కర్ సెంటర్ నుంచి ర్యాలీ కలెక్టరేట్ ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. హనుమకొండ టౌన్ లో ఉదయం నుంచి ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఏఐఆర్ టీడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షుడు గాదె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో రోడ్డు రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు విపరీతంగా పెరగడం, ఇన్సూరెన్స్ ప్రీమియం భారీ పెంపుదల , కేంద్ర ప్రభుత్వం టోల్ గేట్ల స్థానంలో జీపీఎస్ విధానాన్ని తీసుకురావడం ద్వారా లక్షలాది వాహన డ్రైవర్లపై పెనుబారం పడే పరిస్థితి ఉందన్నారు. డ్రైవర్లకు నష్టం చేసే భారతీయ న్యాయ సంహిత ప్రమాదకరమైన చట్టాన్ని రద్దు చేయాలని, రోడ్డు రవాణా రంగాన్ని రక్షించాలని, రోడ్డు రవాణా కార్మికులకు సామాజిక భద్రత చట్టాన్ని రూపొందించాలని కోరారు. రాష్ట్రంలో కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడానికి స్వాగతిస్తున్నాం, కానీ, ఆ నిర్ణయం వల్ల గతంలో ఆటోలో ప్రయాణించే వారి సంఖ్య పూర్తిగా పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా ఆటో డ్రైవర్లకు పూట గడవడం కష్టంగా మారిందన్నారు. ఈ పరిస్థితిని భరించలేక 20మంది ఆటో డ్రైవర్లు రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. అందుకని మహిళ ఉచిత ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో , డ్రైవర్లకు బీడీ , గీతా , నేత కార్మికులకు ఇస్తున్నట్లు తరహాలో నెలకు రూ.4500 జీవన భృతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మూడు నెలల పాటు ఆటోల మీద ఈఎంఐ మారిటోరియం ప్రకటించాలని, ఆటో డ్రైవర్ల ఇన్సూరెన్స్ ప్రభుత్వమే భరించాలని, ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు, ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల ఉచిత వైద్యం మొత్తం రవాణా కార్మికులకు వర్తింపజేయాలనే డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్ టీడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షుడు గాదె ప్రభాకర్ రెడ్డి, ఏఐఆర్ టీడబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి బొల్లారం సంపత్, సుధాకర్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆటో జేఏసీ కన్వీనర్ ఎండీ అంశవల్లి, జేఏసీ సలహాదారులు చిర్ర రమేష్ గౌడ్, బండి లింగయ్య, దేవర మల్లేశం, ఉమ్మడి వరంగల్ జిల్లా స్కూల్ బస్సు అధ్యక్షుడు దొడ్డిపాటి సారయ్య, కార్యదర్శి బి.భాస్కర్, ఆర్గనైజర్ అశోక్, బెనర్జీ, టాక్సీ రాష్ట్ర నాయకులు నాగరాజు, జిల్లా అధ్యక్షులు ఇబ్రహీం, తెలంగాణ స్కూల్ బస్ యూనియన్ కార్యదర్శి మాదాసి విజయకుమార్, కాజీపేట మండల అధ్యక్షుడు గడ్డం శ్రీను, ఇంద కర్ణాకర్, ఆటో జేఏసీ నాయకులు మటెడ ఐలయ్య, ఏఐఆర్ టీడబ్ల్యూఎఫ్ సుమన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి




**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో దాదాపు 17 వేల మంది కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ పద్ధతిన వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్నారని, గత చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్న వీరందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని ఎన్ హెచ్ఎం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నరసింహ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. శుక్రవారం ఎన్ హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో కోఠిలోని కమిషనర్ కార్యాలయం ముందు వందలాది మంది కార్మికులతో మహాధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ, రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఆల్ క్యాడర్స్ ఉద్యోగులందరిని గవర్నమెంట్ రెగ్యులరైజ్ చేయాలని, అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులు విడుదల చేసిన 510 జీవో ద్వారా వీరికి తీవ్ర నష్టం జరిగిందని, చట్ట ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ వేతనం సిబ్బందికి అమలు చేయాల్సి ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఐఏఎస్ ఆర్ వి కర్ణన్ కు రామ రాజేష్ ఖన్నా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బాల సుబ్రమణ్యం, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సిద్దిపేట రాజేశ్వరి రెడ్డి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్లు దుర్గా, ఎల్ స్వప్న, సరికొండ సురేష్ గౌడ్, మధు, హనుమంతు, శిరీష, వసుంధర, అశ్విని, నీరజ, లక్ష్మి, విజయ, కేతన్, డిప్యూటీ సెక్రటరీ బాపు యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, మురళి, సుమన్, ఉప్పలయ్య, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ సంపత్ కుమార్, ఓ సందీప్ కుమార్, నరసింహ, ఆర్ బీఎస్ కే మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ రవీందర్, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ కుమార్, పృథ్వీ , అనూష, లలిత, సురేష్, పావని, సునీత, అనిత, సాగర్, శ్రీమణి జైపాల్, లలిత, లోకేష్, ఉమా, సరస్వతి, జ్యోతి, రవీందర్, ఆయూష్ డిపార్ట్ మెంట్ శ్రీనివాస్, సావిత్రి, అజ్మత్, జోగలక్ష్మి, ఎమ్మె ఎల్ హెచ్ పీ డాక్టర్స్, సెకండ్ ఏఎన్ఎంలు, కాంటిజెంట్ వర్కర్లు, సపోర్టింగ్ స్టాప్, టీబీ వింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన కార్మిక లోకం

### కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా



**వరంగల్ వాయిస్, జనగామ :** జాతీయ కార్మిక సంఘాలుచ సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్ జనగామ జిల్లాలో విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో స్థానిక రైల్వే స్టేషన్ నుంచి కలెక్టరేట్ వరకు రెండు కిలోమీటర్లు వందలాది మంది కార్మికులు, కర్షకులు, సీఐటీసీ, బీఆర్టీయూ, ఐఎన్ టీయూసీ, ఏఐకేఎస్, జేఏడీయూ, ఏఐఏడబ్ల్యూయూ, వివిధ కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించవచారు. కలెక్టరేట్ ఎదుట కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన సభ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్ అధ్యక్షత వహించగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం కనకా రెడ్డి, బీఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు వేముల నర్సింగం, ఐఎన్ టీయూసీ, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, జనగామ జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జేరిపోతుల కుమార్ లు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమంపై దౌర్జన్యం ఆపాలని హెచ్చరించారు. కేంద్ర బిజెపి కార్పొరేట్ మతోన్మాద విధానాలపై కార్మికులు, కర్షకులు తిరగబడతారని ధ్వజమెత్తారు. మూడోసారి అధికారంలోకి రావాలని కలలుగంటున్న బీజేపీని శంకరగిరి మాన్యాలకు ప్రజలు పంపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, బీఆర్ టీయూ, ఐఎన్ టీయూసీ, రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం, మున్సిపల్ గ్రామపంచాయతీ, ఆటో, లారీ, బస్సు, పసుమిత్ర, మధ్యాహ్న భోజన కార్మికులు, అల్యూమినియం వర్కర్స్, హమాలి, భవన నిర్మాణ కార్మికులు, టైలర్, వివిధ రంగాలకు చెందిన యూనియన్ల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, సుంచు విజేందర్, జోగు ప్రకాష్, పి ఉపేందర్, బొట్ల శేఖర్, ఇర్రి ఆహాల్య, పి లలిత, మీట్య నాయక్, శంకరయ్య, దేవదానం, గంగాపురం మహేందర్, మంగ బీరయ్య, జి మాధవి, తిప్పారపు ప్రసాద్, గంధమాల మల్లేష్, వెంకటస్వామి, మంగా, నజియా బేగం, ఆదిలక్ష్మి, జై బున్నిసా, బూడిద, ప్రశాంత్, నారోజు రామచంద్రం, ఏ రాజు, బ్లెస్సింగ్ టన్ మడికంటి రాజు, సతీష్, ఆరిఫ్, నరేష్, రాగల్ల అంజయ్య, కచ్చగల వెంకటేష్, మున్నీర్, బొట్ల వెంకటేష్, శ్రీనివాస్, బొట్ల నాగరాజు, మసి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు భారతదేశ ఆర్థిక సార్వభౌమ అధికారాన్ని కట్టబెడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల వీరయ్య మండిపడ్డారు. అంతేగాక దేశంలో మతతత్వ విధానాలను అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వం రైతు, వ్యవసాయ కార్మిక, అసంఘటితరంగా కార్మికుల, స్కీం వర్కర్ల వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని అలవాల వీరయ్య డిమాండ్ చేశారు. లేకుంటే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుతామన్నారు. శుక్రవారం దేశవ్యాప్త కార్మికుల సమ్మె లో భాగంగా గ్రామీణ భారత్ బందును మరిపెడలో నిర్వహించారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, మున్సిపాలిటీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, పశుమిత్ర కార్మికులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ ఉద్యోగులు, ఇతర కార్మికులు భారీ ఎత్తున ఈ సమ్మెలో పాల్గొన్నారు. ముందుగా స్థానిక ప్రభుత్వ ఆస్పటల్ నుంచి కార్గిల్ సెంటర్ మీదుగా రాజీవ్ గాంధీ బొమ్మ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు కార్మికుల భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ లో జరిగిన రాస్తారోకో, బంద్ నిర్వహించారు. అనంతరం అలవాల వీరయ్య మాట్లాడుతూ పనికి తగ్గ వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు సూచనలను సైతం లెక్క చేయకుండా కేంద్ర ప్రభుత్వం కార్మికుల శ్రమను దోచుకుంటుందని వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ దుండి వీరన్న, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ వడ్లకొండ ఉపేంద్ర, సీపీఐ మండల కార్యదర్శి మారగానీ బాలకృష్ణ, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జిన్నా లచ్చయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న, పశు మిత్ర సీఐటీయూ అనుబంధ సంఘం నాయకురాలు ఎం పుష్పాంజలి, అంగన్వాడి ప్రాజెక్టు నాయకురాలు కుమ్మరి కుంట్ల జ్యోతి, ఆశ వర్కర్ల మండల అధ్యక్షురాలు ఆసియా, కోశాధికారి సునీత, మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ నాయకులు కేలోతు శ్రీనివాస్, బి.నాగేశ్వరరావు, ట్రేడ్ యూనియన్, ప్రజా సంఘాల నాయకులు గుండగాని మధుసూదన్, వెంకటేష్, యాదగిరి, ముత్తయ్య, షరీఫ్, నందిపాటి వెంకన్న, అల్లి శ్రీనివాస్ రెడ్డి, జనక సైదులు, జామ్మూర్తి, లక్ష్మారెడ్డి, వీరబాబు ఉన్నారు.

# పాత పెన్షన్ పునరుద్ధరించాలి

### టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్




**వరంగల్ వాయిస్, హనుమకొండ:** ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపు మేరకు తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం పక్షాన నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎదుట భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇన్కమ్ టాక్స్ పరిమితిని పది లక్షలకు పెంచాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులనందరిని రెగ్యులర్ చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శ్యాంసుందర్, రాము నాయక్, లక్ష్మీప్రసాద్, సారంగపాణి, జిల్లా నాయకులు రాజమౌళి, సలీం, సురేష్, రాజ్యలక్ష్మి, జయంతి, పావని, రాజీవ్, సింధురాణీ, గ్రేస్, భాగ్య లక్ష్మి, నవీన్, అనూప్, ప్రణయ్, మల్లేశం, రామ్ ప్రసాద్, శ్రీనివాస్, ఉదయ్,సిద్దు, పైడి రాజు, రమేష్, అజీమ్, మేహబూబ్ అజయ్, ఆదర్శ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సిద్ధంగా ఉండాలి

## ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్



**వరంగల్ వాయిస్, ములుగు :** మేడారం మహా జాతరకు వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిబద్ధత, అంకితభావంతో పనిచేసి, మేడారం జాతరను విజయవంతం చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్ అన్నారు. శుక్రవారం మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతర విధులకు కేటాయించబడిన సెక్టోరల్ అధికారులు, సిబ్బందికి రెండవ విడత శిక్షణా కార్యక్రమాన్ని ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ, జాతరలో విధులు నిర్వహించే అధికారులకు శిక్షణ నేటితో ముగిసిందని, అధికారులు జాతర విధులలో పాల్గొనడానికి సిద్ధంగా ఉండాలన్నారు. జాతర విజయవంతానికి అధికారులు కృషి చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని తెలిపారు. జంపన్నవాగు వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఏ మాత్రం విధులలో ఏమరుపాటు గా వ్యవహరించరాదని సూచించారు. జాతర పరిసరాల్లో భక్తులకు అర్థమయ్యేలా ఆర్ అండ్ బీ శాఖవారు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జన సముహంలో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం 24 గంటలు చేయాలన్నారు. దుర్వాసన రాకుండా ఎప్పటికప్పుడు గల్ఫర్ తో శుభ్రం చేస్తుండాలన్నారు. జాతర చుట్టూ 5 కి.మీ.పరిధిలో అన్ని ఏర్పాట్లు చేయాలని, పారిశుద్ధ్యాన్ని పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాం, గ్లౌజ్ లు, మాస్కులు ఇవ్వాలన్నారు. అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆరోగ్య పరంగా మందులు అందుబాటులో పెట్టుకొని సర్వ సన్నద్ధంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆలయ అలంకరణ, లైటింగ్, పరిసరాలు గిరిజన సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం జాతర నిర్వహించాలని అన్నారు. ఇంజినీరింగ్, పారిశుద్ధ్య సిబ్బంది సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. శాఖలవారు సెక్టార్లను అంతర్గతంగా విభజించి, సిబ్బందికి షిప్టులవారీగా విధులు అప్పజెప్పాలన్నారు.గద్దెల వద్ద విధులు నిర్వర్తించే వారు సహనం కోల్పోకుండా భక్తులకు సేవలందించాలన్నారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి సెక్టార్ లో త్రాగునీరు, టాయిలెట్లు తదితర కనీస సౌకర్యాలు వుండేలా, సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు, సిబ్బంది తమ తమ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం అధికారులకు జాతర విధులకు సంబంధించి ప్రత్యేక గుర్తింపు కార్డ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)వేణు గోపాల్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకన్న, జిల్లా వైద్య అధికారి అలేం అప్పయ్య , అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు , ఇతర సెక్టోరల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కండి



**వరంగల్ వాయిస్, భీమారం :** రాబోయే పరీక్షలకు విద్యార్థులు అందరూ కూడా ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్, తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఆయన పోగు అశోక్ విద్యార్థులకు సూచించారు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్, హైస్కూల్ భీమారంలో ప్రిన్సిపల్ అధ్యక్షతన జరిగిన విద్యార్థులకు ప్రేరణ సదస్సులు భాగంగా సైకాలజిస్ట్ పోగు అశోక్ విద్యార్థులకు వివిధ అంశాలపై సూచనలు అందించారు. పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో తెలియజేస్తూ వారిని ఉత్తేజితులను చేశారు. ప్రతి విద్యార్థి కూడా తమ మీద తాము నమ్మకాన్ని పెంచుకోవాలని, ఆ నమ్మకమే మనల్ని ఉన్నత స్థాయిలో నిలబెడుతుందని, ఆత్మవిశ్వాసంతో ప్రతి పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయాలని సూచిస్తూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. ఆసక్తితో చదివినట్లయితే అది మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆసక్తి ఉంటే ఏ శక్తి కూడా మనల్ని ఆపలేదని విద్యార్థులను ఉత్తేజితులను చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి ప్రేరణ అవగాహన సదస్సులు చాలా చాలా అవసరమని, దాని ద్వారా విద్యార్థులలో కొంత అవగాహన కలిగి వారు ఉత్తేజితులు అయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ పోగు అశోక్ ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనుముల హేమలత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక




**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 10వ తరగతి కి చెందిన ఎండీ అఫ్రోజ్, 9వ తరగతిఃకి చెందిన ఓ.సాత్విక, వి.సౌజన్యలు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేటి నుంచి 19వరకు సూర్యాపేటలో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ పోటీలకు హనుమకొండ జిల్లా నుండి ప్రాతినిత్యం వహిస్తారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పి. సునీల్ కుమార్ తెలిపారు. ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీతరాణి విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ చాటాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయ బృందం కూడా అభినందనలు తెలిపారు.

## సాగంటి మంజులకు ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈనెల 10 నుంచి 16 వరకు హైదరాబాద్ సాలర్ జంగ్ మ్యూజియంలో ఆంధ్రప్రదేశ్ కాట్రేనికోనకు చెందిన ప్రముఖ చిత్రకారుడు అంజి అకోండి నిర్వహించిన చిత్ర కళా ప్రదర్శన మాస్టర్ స్ట్రోక్ 3లో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 50మంది చిత్రకారులు పాల్గొనగా తెలంగాణ రాష్ట్రం హనుమకొండ జిల్లా గోపాలపురానికి చెందిన ప్రముఖ చిత్రకారిణి సాగంటి మంజుల వేసిన చిత్రం కూడా చోటు సంపాదించుకుంది. ఈ సందర్భంగా వారం రోజుల ప్రదర్శన అనంతరం ప్రముఖుల చేతుల మీదుగా సాగంటి మంజుల శాలువా, సర్టిఫికెట్, జ్ఞాపికతో ఘన సన్మానం అందుకున్నారు. సాగంటి మంజుల వరంగల్ ఎల్ బీ ఉపాధ్యాయ విద్యా కళాశాలలో లెక్చరర్ గా విధులు నిర్వర్తిస్తూ, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ స్థాపించి, ఎందరో చిన్నారులకు, చిత్రకారులకు శిక్షణ ఇస్తూ, పలు పోటీలు నిర్వహిస్తూ, బహుమతులు అందిస్తూ చిత్రకళకు సేవ చేయడమే కాకుండా పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు ఈ అవకాశం రావడం అదృష్టమని, ఇంత మంది ప్రముఖ చిత్రకారుల చేతుల మీదుగా సన్మానించబడడం ఓరుగల్లు ఆడబిడ్డగా చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారులు డాకొజు శివ ప్రసాద్, ప్రముఖ ఆర్టిస్ట్ ఆర్ట్ డైరెక్టర్ ఏలూరి శేష బ్రహ్మం, ఫైన్ ఆర్ట్స్ కళాశాల రిజిస్ట్రార్ సుందర్ కుమార్, హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షుడు రమణారెడ్డి, ప్రఖ్యాత కార్టూనిస్ట్ శంకర్, దార్ల నాగేశ్వర్ రావు గార్లతో పాటు 50మంది చిత్రకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్‌కు దరఖాస్తుల స్వీకరణ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా శుక్రవారం 20వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో కాశిబుగ్గ శివాలయం వద్ద ఉచిత విద్యుత్ కోసం ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గుండేటి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలో భాగంగా 200 యూనిట్ల లోపు ఉన్నటువంటి ప్రజలందరికీ ఉచిత కరెంటు పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ జ్యోతిర్మయి నాథ్, లైన్ మెన్ ఆదాం, 20వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు తోట బాలరాజు, కూరాకుల చంద్రశేఖర్, బండారి కన్నయ్య, చంద్రం, స్థానికులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండు చందన పూర్ణచందర్ ప్రత్యేకపూజలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రంగశాయిపేటలోని నెహ్రూ విగ్రహం జంక్షన్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం వద్ద ప్రతిష్టించిన "బొడ్రాయి (గ్రామదేవతల)" ప్రతిష్టాపనల కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయినందున శుక్రవారం 42వ డివిజన్ కార్పొరేటర్ "గుండు చందన పూర్ణచ%శీ%దర్" దంపతులు ముందుగా శ్రీ లక్ష్మి గణపతి దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం "శ్రీ మహంకాళి దేవాలయంలో" అమ్మవారికి చీర, మట్టిగాజులు, ఒడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ బొడ్రాయి ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ ప్రజలందరూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న బొడ్రాయి (గ్రామదేవతల) ప్రతిష్టాపనల కార్యక్రమం గ్రామ ప్రజలందరి సహకారంతో విజయవంతంగా పూర్తయిందని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎలాంటి అపశ్రుతులు దొరలకుండా అంగరంగ వైభవంగా తుని తపోవన అశ్రమాధిశులు సద్గురు "శ్రీ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి" గ్రామ పురోహితులు శ్రీ వెళిదే నరసింహమూర్తి శర్మ, శ్రీ వెళిదే ప్రభాకర్ శాస్త్రి, శ్రీ వెళిదే భార్గవ్ శర్మ, శ్రీ వెళిదే ప్రదీప్ శాస్త్రి చేత బొడ్రాయి గ్రామ దేవతల ప్రతిష్టాపన కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఇంతటి మహాత్కార్యాన్ని విజయవంతం చేసిన రంగశాయిపేట యూత్ ఫోర్సు కమిటీ సభ్యులకు, బొడ్రాయి ప్రతిష్టాపన కార్యనిర్వాహక కమిటీ కన్వీనర్ కొల్లూరి యోగానంధ్, పర్యవేక్షణ కమిటీ కన్వీనర్ కేడల జనార్ధన్, సమన్వయ కమిటీ కన్వీనర్ గుండు పూర్ణచందర్, ప్రతిష్టాపన అన్ని విభాగాల కమిటీ సభ్యులకు, గ్రామ పురోహితులకు, అన్ని కుల సంఘాల ప్రజలకు, గ్రామ ప్రజలందరికీ, ముఖ్యంగా ఆర్థిక రూపెన, వస్తువు రూపేణ విరాళాలు అందజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్లాస్టిక్ ఫ్రీగా మేడారం జాతర నిర్వహించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాబోవు మేడారం జాతరలో ప్లాస్టిక్ ఫ్రీ మేడారం జాతరగా నిర్వహించి పర్యావరణాన్ని ముఖ్యంగా అక్కడ ప్రజలకు మేలు చేయాలని హనుమకొండ జిల్లా వినియోగదారుల సమాచార సంఘం అధ్యక్షుడు, ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ అన్నారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు, ఇతర పర్యవసనాలపై రతన్ సింగ్ వలంటీర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం తను రాసిన కరపత్రాన్ని ఏవీవీ కళాశాల ప్రిన్సిపాల్ విజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. 75సంవత్సరాల వయసులో కూడా రతన్ సింగ్ పర్యావరణపై చేస్తున్న పోరాటం అద్భుతమని, తను ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు, అధ్యాపకురాలు డాక్టర్ ఎస్ అనిత, వరంగల్ జిల్లా కన్స్యూమర్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, పర్యావరణవేత్త సర్వేశం పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** మండల కేంద్రానికి చెందిన యాదగిరి అశోక్ కుటుంబం ఆర్థిక పరిస్థితి అగమ్య గోచరంగా ఉండగా వారి పరిస్థితిని చూసి చలించి నేనున్నా అంటూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అల్లం బాలకిషోర్ రెడ్డి రూ.10,000 ఆర్థిక సాయాన్ని అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందికొండ రాజు, కందికొండ రాజకుమార్, లంబాడి మహేందర్, ఎనపోతుల కమలాకర్, తోట కమలాకర్, చాడ ప్రభాకర్ రెడ్డి, చాడ శ్రీనివాసరెడ్డి, కుల వేణు, వీరాటి మాధవరెడ్డి, నాగేల్లి రమేష్, ఎంజాల అశోక్, ఎండీ అఫ్రోచ్. కోట కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ టు పొలిటికల్

- గడ్డం కేశవమూర్తి




**పోలీస్ శాఖలో తనదైన ముద్ర వేసుకున్న ఉన్నతాధికారి పొలిటికల్ ఎంట్రీకి సిద్ధపడుతున్నారు. ఎస్సైగా పోలీస్ శాఖలో అడుగుపెట్టిన పుల్ల శోభన్ కుమార్ అంకుఠిత దీక్షతో పనిచేసి సీఐ, డీఎస్పీ, ఏఎస్పీగా పదోన్నతులు పొందారు. ప్రస్తుతం అదనపు డిప్యూటీ కమిషనర్ (స్పెషల్ ఆపరేషన్స్ టీమ్) గా సైబరాబాద్‌లో విధులు నిర్వహిస్తున్నారు. సొంత శాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన శోభన్ కుమార్ కు ప్రజలతో సత్సంబంధాలే ఉన్నాయి. పట్టుదలతో ఒక్కో మెట్టు ఎక్కుతూ ఉన్నత స్థానానికి ఎదిగిన ఆయన నేడు తన ఎదుగుదలకు కారణమై ప్రజానీకానికి సేవ చేసేందుకు సై అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తే వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచి విజయం సాధిస్తానన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు.**

## వరంగల్ ఎంపీ బరిలో పుల్ల శోభన్ కుమార్

**పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి సై**

**కాంగ్రెస్ అధిష్టానం మద్దతు**

**అంకుఠిత దీక్షతో ఎస్సై నుంచి ఏఎస్పీ స్థాయికి**

**ప్రజలకు సేవ చేసేందుకు సిద్ధం**

పోలీస్ శాఖలో తనదైన శైలిలో ప్రయాణం సాగించిన పుల్ల శోభన్ కుమార్ అనూహ్యంగా రాజకీయ రంగంలో తన ముద్ర వేసేందుకు ముందుకు కదిలాడు. మంచికి మారుపేరుగా నిలిచిన ఆయన నేడు ప్రజాభిమానాన్ని చూరగొనేందుకు పార్లమెంట్ ఎన్నికల యవనికపై నిలుస్తున్నారు. అపజయం ఎరుగని ఆయన నేడు ప్రజాక్షేత్రంలో నిలిచి గెలిచేందుకు తన శక్తి కూడగట్టుకుంటున్నాడు. అధికార కాంగెస్ పార్టీ నుంచి వరంగల్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేసేందుకు మహామహులు సిద్ధమవుతున్న తరుణంలో అనూహ్యంగా పుల్ల శోభన్ కుమార్ పేరు తెరపైకి వచ్చింది. ఇదే పార్లమెంట్ పరిధికి చెందిన పోలీస్ ఉన్నతాధికారి కావడం ఆయనకు కలిసి రావొచ్చని పార్టీ అధిష్టానం ఆలోచిస్తోంది. కాంగ్రెస్ పార్టీ చేసిన సర్వేలో ఈయనకు మద్దతు ఎక్కువగా వచ్చినట్లు తెలుస్తోంది. అందుకే శోభన్ కుమార్ ను వరంగల్ ఎంపీ స్థానంలో పోటీలో నిలిపేందుకు ఆ పార్టీ అధిష్టానం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. వరంగల్ పార్లమెంట్ ఎస్సీలకు రిజర్వ్ కావడంతో మాదిగ సామాజిక వర్గానికి చెందిన శోభన్ కుమార్ ను పోటీ చేయించేందుకు కాంగ్రెస్ సమాయత్తం అవుతోంది.




### ప్రభావితం చేయగల వ్యక్తి..

అధికార కాంగ్రెస్ పార్టీ తరపున వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి బరిలో దింపే అభ్యర్థి కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అన్వేషణ ప్రారంభించింది. పాత కాపులను పక్కన పెట్టి కొత్త వారి కోసం వెతుకుతున్నట్లు తెలుస్తోంది. వరంగల్ పార్లమెంట్ స్థానం ఎస్సీలకు రిజర్వ్ కావడం, పాత వారిలో ఆ సామాజిక వర్గాన్ని ప్రభావితం చేయగలిగిన వారు పెద్దగా లేకపోవడంతో, అధిష్టానం పెద్దల దృష్టి కొత్తవారి పైకి మళ్లింది. ఈ క్రమంలో అనేక కోణాల్లో అభ్యర్థుల పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కులం, ప్రాంతం, అభ్యర్థుల సామర్థ్యం, గుణగణాలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ విషయమై ఇప్పటికే రహస్యంగా తమ పద్ధతుల్లో అధిష్టానం పెద్దలు సర్వే జరిపించినట్లు తెలుస్తోంది.

### అనూహ్యంగా శోభన్ కుమార్ పేరు..

సర్వేలో భాగంగా రకరకాల వర్గాలకు చెందిన వ్యక్తుల పేర్లు పరిశీలనకు వచ్చినప్పటికీ దాంట్లో పోలీస్ ఉన్నతాధికారి పుల్ల శోభన్ కుమార్ పేరు అనూహ్యంగా తెరపైకి వచ్చి చేరిందని తెలుస్తోంది. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన శోభన్ కుమార్ గత 33ఏళ్లుగా వివిధ హోదాలలో పోలీస్ శాఖలో విధులు నిర్వహించి ప్రస్తుతం ఏఎస్పీ స్థాయిలో పనిచేస్తున్నారు. ఆయన మాదిగ సామాజిక వర్గానికి చెందినవారు. పోలీస్ శాఖలో సమర్థుడిగా పేరు తెచ్చుకున్న వ్యక్తి. 33 ఏళ్ల సర్వీసులో ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అనేక ప్రాంతాల్లో పనిచేశారు. ఈ ప్రాంతాలకు చెందిన వ్యక్తులతో విస్తృతమైన సంబంధాలను కలిగి ఉన్న వ్యక్తి కావడంతో కాంగ్రెస్ అధిష్టానం ఈయన పేరుని తీవ్రంగా పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.

### సామాజిక సేవ..

పోలీసు ఉన్నతాధికారిగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కువ కాలం పనిచేసి పుల్ల శోభన్ కుమార్ ఇక్కడి ప్రజలకు పలు విధాలైన సేవా కార్యక్రమాలు అందించారు. ముఖ్యంగా తన సొంత గ్రామమైన ఉప్పల్ లో యువతకు పోలీసు ఉద్యోగాలు సాధించేందుకు ప్రేరణ కల్పించారు. పలు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా కమలాపూర్ మండల యువతకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. అయితే ఉప్పల్, కమాలాపూర్ మండల పరిధిలో అధికంగా ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దడంలో పుల్ల శోభన్ కుమార్ పాత్ర కీలకమైంది. అలాగే జయశంకర్ భూపాలపల్లి ఏఎస్పీగా పనిచేసిన కాలంలో దేశవ్యాప్తంగా ఉత్తమ సేవలందించిన పోలీసు అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందించే ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ను పుల్ల శోభన్ కుమార్ అందుకోవడం విశేషం.

### బయోడేటా..

**పేరు :** పుల్లా శోభన్ కుమార్

**పుట్టిన తేదీ :** 24 జనవరి 1970

**స్వస్థలం :** ఉప్పల్, కమలాపూర్ మండలం, హనుమకొండ జిల్లా

**విద్యార్హతలు :**

1నుంచి 10వ తరగతి వరకు ఉప్పల్

ఎల్ బీ కళాశాలలో డిగ్రీ

ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ సోసియాలజీ

**ప్రస్తుత చిరునామా :**

ఫేజ్ -1 టీచర్స్ కాలనీ, హనుమాన్ గుడి దగ్గర, హనుమకొండ

**వృత్తి :** పోలీసాఫీసర్

- 1991లో ఎస్సైగా ఖానాపూర్ పోలీస్ స్టేషన్
- హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ 1997
- కాజీపేట పోలీస్ స్టేషన్ 1997-2000
- పరకాల పోలీస్ స్టేషన్ 2000-2003
- భూపాలపల్లి పోలీస్ స్టేషన్ సీఐగా పదోన్నతి 2004-2007
- హసన్‌పర్తి లో సీఐగా 2007-2009
- వరంగల్ మిల్స్ కాలనీ సీఐగా2010-2013
- హనుమకొండ, మామునూర్ డీఎస్పీగా 2014-2018
- అదనపు పోలీసు సూపరింటెండెంట్ భూపాలపల్లి 2019-2023
- ప్రస్తుతం అదనపు డిప్యూటీ కమిషనర్‌గా సైబరాబాద్‌లో (స్పెషల్ ఆపరేషన్స్ టీమ్)



# రేపటికి పనులు పూర్తి చేయండి

**భక్తులకు ఇబ్బందులు రావొద్దు**

**అగ్రంపహాడ్ జాతరలో కలెక్టర్ సిక్తా పట్నాయక్**





**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈ నెల 21నుంచి నాలుగు రోజుల పాటు ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. అన్ని ఏర్పాట్లను శనివారం నాటికి పూర్తి చేయాలని సూచించారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ జాతర పనులను ఆమె శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం జరుగుతున్న స్నాన ఘట్టాలు, పబ్లిక్ టాయిలెట్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వెహికల్ పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి పోలీస్ శాఖ వారికి తగు సూచనలు చేశారు. జాతర సమీపిస్తున్న నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లు, పనులు చేపడుతున్న వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏవైనా పనులు అసంపూర్తిగా ఉన్నట్లయితే వాటిని శనివారం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమీక్ష సమావేశానికి ముందు అమ్మవార్లను కలెక్టర్ దర్శించుకున్నారు.

### నర్సరీ సందర్శన..

ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న నర్సరీని ఆమె సందర్శించారు. అక్కడ పెంచుతున్న వివిధ రకాల మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. వేసవి కాలం సందర్భంగా తీసుకుంటున్న జాగ్రత్తలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిషోర్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఆత్మకూరు సీఐ సంతోష్, ఈవో శేషగిరి, పంచాయతీరాజ్ డీఈ లింగారెడ్డి, ఎస్ఆర్ఎస్పీ డీఈ వేణుగోపాల్, ఎలక్ట్రిసిటీ ఏఈ రవికుమార్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, ఏపీవో రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి పేటలో విస్తృత ఏర్పాట్లు చేయండి

**బల్దియా ఇంచార్జి కమిషనర్ రాధిక గుప్తా**

**సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణంలో క్షేత్రస్థాయి పర్యటన**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అమ్మవారిపేట సమ్మక్క, సారలమ్మ జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయాలని బల్దియా ఇంచార్జి కమిషనర్ రాధిక గుప్తా ఆదేశించారు. బల్దియా పరిధి 44 వ డివిజన్ అమ్మవారిపేటలో ఈనెల 21 నుంచి జాతర నిర్వహించనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలన్నారు. శుక్రవారం హనుమకొండ అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, బల్దియా ఉన్నతాధికారులు, హన్మకొండ జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి క్షేత్రస్థాయి పర్యటించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ రాధిక గుప్తా మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు ఉండాలని, శానిటేషన్ తో పాటు తాగు నీటి వసతి కల్పించాలని, లైటింగ్ ఏర్పాట్లు చూడాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ అమ్మవారి పేటలో కల్పించాల్సిన వసతులను వివరించారు. జారత సమయంలో సమీపంలో ఉన్న స్టోన్ క్రషింగ్ యూనిట్ లను మూసి వేయాలని, అమ్మవారి పేట మీదుగా తిమ్మాపూర్ వరకు బస్సులు నడిపించాలని కోరగా తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.

అనంతరం ఇంచార్జి కమిషనర్ రాధిక గుప్తా మాట్లాడుతూ పోలీస్, ఐసీడీఎస్ శాఖలచే కంట్రోల్ రూం ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ శాఖ వారితో మాట్లాడి రోప్ పార్టీని అందుబాటులో ఉంచేలా చూడాలని, మొబైల్ టాయిలెట్ వాహనాలను భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయాలని, జాతర పూర్తయ్యే వరకు పారిశుధ్య సిబ్బందిని, డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాలన్నారు. గుట్ట పైనున్న శివుడిని భక్తులు దర్శించుకోవడానికి వీలుగా రాత్రి వేళల్లో విద్యుద్ దీపాలను అలంకరించాలన్నారు. ఈ నెల 18 లోగా జాతరకు పూర్తి ఏర్పాట్లు చేయాలని, స్థానిక శాసన సభ్యులు, ఉన్నతాధికారులు, ఆలయ అధికారులు, ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులతో సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేసి ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జలగం అనిత-రంజిత్, బల్దియా అదనపు కమిషన్ అనిసుర్ రషీద్, ఆర్ డీఓ రమేష్, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఖాజీపేట తహశీల్దార్ బావు సింగ్, ఈఈ సంజయ్ కుమార్, డీఈ సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** సమాచార హక్కు వికాస సమితి క్యాలెండర్ ను శుక్రవారం ఊకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆవిష్కరించారు. సమాచార హక్కు వికాస సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సాధుల పూర్ణ చందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కరోబార్ డక్క రత్నాకర్, సిబ్బంది సూరమ్మ, సారయ్య, అరుణ్, బంక ప్రసాద్, కొమ్మాకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనకు అసెంబ్లీ ఆమోదం

**సమున్నత సమాజ నిర్మాణానికి శ్రీకారం**

**ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన బీసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలోని ప్రజల వాస్తవ స్థితిగతులు, వివరాలను శాస్త్రీయంగా సేకరించేందుకు వీలుగా చేపట్టిన కుల గణనను శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించడంపై రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు హర్షం ప్రకటించారు. రాష్ట్రంలోని బలహీన వర్గాలు తమ జీవితాలలో సమున్నతంగా ఎదిగే 'లక్ష్యసాధన'కు ఇది శుభారంభంగా నిలుస్తుందన్నారు. బీసీలు దశాబ్దాలుగా తమ లెక్కలు తీసి జనాభా దామాషా మేరకు వాటా కల్పించాలని చేస్తున్న డిమాండ్ ఇన్నాళ్ళకు నేరవేరబోతుందన్నారు. ఇది ఒక చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. త్వరలో చేపట్టనున్న 'కుల సర్వే' త్వరితగతిన పూర్తికావాలని, ప్రభుత్వం తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని, ఆ దిశగా బీసిల చిరకాల డిమాండ్లు అన్నీ క్రమంగా నెరవేరాలని ఆయన ఆకాంక్షించారు. కుల గణనకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన అనంతరం శాసనసభలోని చాంబర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖా ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ బాల మాయ దేవి తదితర అధికారులతో కలిసి వకుళాభరణం కృష్ణమోహన్ రావు ముఖ్యమంత్రిని కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈవీఎంల తనిఖీ పూర్తి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ఈవీఎంల గోదాం వద్ద శుక్రవారం ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆధ్వర్యంలో పూర్తి చేశారు. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు పాల్గొన్నారు.




# ఇద్దరు దొంగల అరెస్ట్

**తాళం వేసిన ఇండ్లే లక్ష్యం**

**పట్టుకున్న వరంగల్ సీసీఎస్, సుబేదారి పోలీసులు**

**రూ.5.10లక్షల నగదు, 70.43 గ్రాముల బంగారం స్వాధీనం**



**వరంగల్ వాయిస్, క్రైం :** రాత్రి పూట తాళం వేసి ఉన్న ఇండ్లే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను వరంగల్ సీసీఎస్, సుబేదారి పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. వారినుంచి రూ.5.10లక్షల నగదు, 70.43 గ్రాముల బంగారంతోపాటు రెండు మొబైల్ ఫోన్లు, టీవీఎస్ స్పోర్ట్స్ మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెలితే హనుమకొండ ప్రగతి నగర్, రామకృష్ణ కాలనీకి చెందిన పల్లపు దుర్గ ప్రసాద్, దర్గా ఖాజీపేట్ హన్మాన్ కాలనీకి చెందిన వలపదాసు సాయి దత్తాత్రేయ గంజాయి, మద్యంకు అలవాటుపడ్డారు. గంజాయి సేవిస్తున్న క్రమంలోనే వారు మిత్రులుగా మారి డబ్బులకోసం రాత్రి పూట దొంగతనాలకు శ్రీకారం చుట్టారు. దొంగతనం విషయమై సుబేదారి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కాగ సీసీఎస్ ఇన్ స్పెక్టర్ బి.శంకర్ నాయక్, సుబేదారి క్రైమ్ టీమ్స్ లతో కలిసి నిందితుల ఆచూకి కోసం శాస్త్రీయ, సాంకేతిక సమాచారం ఆధారంగా గురువారం నిందుతులను అదుపులోకి తీసుకున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com